జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761



epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 3-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 118 పేజీలు: 8 వెల : రూ.7


# ఆయన.. మాకు.. వరం



* ఆశయాలు, లక్ష్యాలను కొనసాగిస్తాం.. పేదలకు భరోసాగా నిలుస్తాం
* సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్తాం
* వరం కుమారులు ప్రసాద్, సంతోష్
* దివ్యాంగులకు వీల్ చైర్ల పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబరు 2 (వార్త):** వరం పేరిట మరిన్ని సేవలు విస్తృతం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు అంధవరపు ప్రసాద్, సంతోష్ తెలిపారు. ఆయన ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ నిరు పేదలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ మాజీ చైర్మన్ అంధ వరపు వరహనరసింహం (వరం) వర్ధంతి సందర్భంగా సోమవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో గల కళింగ వైశ్య కళ్యాణ మండపంలో నగర కళింగ కోమటి సంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఊన్న నాగరాజు అధ్యక్షతన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు వరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వరం జాతి ఐక్యతను కాపాడుతూ విశేష సేవలు అందించి కళింగ వైశ్య జాతి గౌరవాన్ని పెంచారని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన కుటుంబ సభ్యులు కూడా వరం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని



ఆకాంక్షించారు. కళింగ వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ అంద వరపు వరం కేవలం జాతి కోసమే కాకుండా శ్రీకాకుళం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పైడిశెట్టి జయంతి మాట్లాడుతూ తన తండ్రి మన మధ్య లేక పోయినా ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. సంఘం పెద్దలు సూచనలు సలహాలతో ముందుకు వెళ్తామన్నారు. పలువురు సంఘం పెద్దలు మాట్లాడుతూ రానున్న కాలంలో వరం జయంతి వర్ధంతి కార్యక్రమాలను కుటుంబ సభ్యులతో పాటు సంఘం తరపున కూడా అత్యంత ఘనంగా నిర్వ హించాలని కోరారు. అనంతరం దివ్యాంగులకు వీల్‌చైర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తంగుడు జోగారావు, వరం తనయులు అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్, సంఘం పెద్దలు కోరాడ రమేష్, అంధవరపు రఘు, కోణార్క్ శ్రీను, అందవరపు గోవిందరాజులు, బరాటం నాగేశ్వరరావు, పీవీ రమణ కోరాడ హరగోపాల్, తంగుడు నాగేశ్వర రావు, ఊన్న సర్వేశ్వరరావు, వైశ్యరాజు చంద్రమౌళి రాజు, జామి భీమశంకర్, వరం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్.. చిరస్మరణీయుడు

* టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పేరాడ తిలక్

**టెక్కలి, సెప్టెంబర్2 (వార్త):** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త పేరాడ తిలక్, పార్టీ నేతలు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోమవారం టెక్కలి లోని వైఎస్ కాంస్య విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల సంక్షేమానికి అనేక పథకాలు పెట్టి వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా మిగిలారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమం అందజేశారని, మరల తన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ పాలనను సాగించారన్నారు. నేరుగా ప్రజలకే సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనసుల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు నేడు రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కక్ష పూరిత పరిపాలన సాగుతుందని విమర్శించారు. అనం తరం జిల్లా ఆస్పత్రిలో రోగులకు దుప్పట్లు పళ్లు పంపిణీ చేశారు. సత్యసాయి నిత్య అన్నదానం వారితో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు నడుపూరు శ్రీరామమూర్తి రోణంకి ఉమామహేశ్వరరావు, అన్నెపు రామారావు, సంపతరావు హేమ సుందరరావు, జోగి రాములమ్మ, పీత హేమలత, ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నందిగాంలో..

దివంగత ముఖ్యమంత్రి పేదల పెన్నిధి, పేదల హృదయాల్లో దేవునిగా గూడు కట్టుకున్న వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నందిగాంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో మండల కాంప్లెక్స్ ఆవరణలోని వైఎస్ఆర్ విగ్రహానికి మండల నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలిసి వైఎస్ఆర్సీపీ టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫల్గుణరావు, జె సి ఎస్ మండల కన్వీనర్ జడ్యాడ జయరాం, నందిగాం మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతం, ఎంపీటీసీ సభ్యులు అంబోడి విష్ణు, కణితి రామచంద్రుడు, రోణంకి ధర్మారావు, లవునిపల్లి ధనరాజ్, నడుపూరు పాపారావు, సర్పంచులు పోలాకి మోహన్ రావు కణితి నారాయణమూర్తి, బొమ్మాలి గున్నయ్య, మడపాల సంజీవరావు, తమిరి రాజు, రోనంకి బాబురావు, బొంగి హనుమంత రావు, తమిరి దేవేందర్ రావు, భార్నాన బాబురావు, కొనారి రామారావు, పేరాడ రమేష్, బొంగు మోహనరావు, శంబాణ దానయ్య, పొందల లచ్చయ్య,కవిటి ఎర్రన్న,రోణాంకి దిల్లేశ్వరరావు, అక్కురాడ లోకనాదం, కురమాన ఉత్తంకుమార్, రత్నాల చిట్టిబాబు, మహేష్, చిన్నబాబు, గిరి, ధనుష్ 37 పంచాయతీలకు సంబంధించి సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# సీదిరి.. నోటిని అదుపులో పెట్టుకో

* తుఫాన్‌పై తప్పుడు రాజకీయాలేంటి?
* చంద్రబాబు ప్రజలను ఆదుకుంటున్నారు
* ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించం
* మాజీ మంత్రిపై మండిపడ్డ టీడీపీ నేతలు



**పలాస, సెప్టెంబర్ 2 (వార్త):** తుఫాన్‌తో ప్రజలు అల్లాడుతుంటే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రాజకీయ స్వార్థం కోసం రెచ్చగొట్టేలా మాట్లాడుతు న్నారని పలాస టీడీపీ నేతలు మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే ప్రతి చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం పలాసలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలు మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు తుఫాన్ సమయంలో క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నా రన్నారు. అటువంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. మీ అక్రమాలు, ఆగడాలు భరించలేకే పలాస నియోజకవర్గ ప్రజలు చిత్తుగా ఓడిం చారన్నారు. విమర్శలు చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేయాల న్నారు. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని, నోటిని అదుపులో పెట్టు కోవాలని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వజ్జ బాబురావు, లొడగల కామేశ్వరరావు, బడ్డ నాగరాజు, దువ్వాడ శ్రీకాంత్, రవి శంకర్ గుప్తా, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, సప్ప నవీన్, గంగారావు, లోడగల కామేస్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పొలాల్లో నీరు.. రైతు కంట కన్నీరు

నరసన్నపేట, సెప్టెంబరు2(వార్త): నరసన్నపేట మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఖరీఫ్ సీజన్‌లో వేసుకున్న పంటలు నీటిపాలయ్యాయి. ఏ గ్రామంలో చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుంది. ఈ ఏడాది పంట బాగా పండి చేతికి అందుతుందని భావించిన రైతులకు కన్నీరే మిగిలింది. పొలాలలో చూస్తే నీట మునిగిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీంతో రైతులు పొలాలకు చేరుకొని తమ పంటను రక్షించుకునే పనిలో పడ్డారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాతలు అభ్యర్థిస్తున్నారు.



# రొయ్యల అక్రమ సాగును నిలిపేయండి

■ అధికారులకు టెక్కలి ఆర్డీవో సుదర్శనదొర ఆదేశాలు
■ హనుమంతు నాయుడుపేట పరిసర ప్రాంతాల్లో పరిశీలన
■ రైతులకు న్యాయం చేస్తామని హామీ

సంతబొమ్మాళి, సెప్టెంబరు2(వార్త): హనుమంతు నాయుడుపేట పరిసర ప్రాంతాల్లో రొయ్యల అక్రమ సాగుతో రైతుల పొలాలు.. బీడు భూములుగా మారుతున్న నేపథ్యంలో 'వార్త'లో కథనం రావడంపై టెక్కలి ఆర్డీవో సుదర్శన్ దొర స్పందించారు. సోమవారం ఆయన ఆరొయ్యల చెరువులను పరిశీలించారు. ఒక ఎకరాకి మాత్రమే అనుమతులు ఉన్నట్లు, మరో సుమారు 15 ఎకరాలు అక్రమంగా రొయ్యలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో మంచినీటి చెరువు కలుషితమవుతున్నట్లు పరిశీలనలో తేలింది. తంపర భూముల నుంచి మంచినీటి చెరువుకు వచ్చే కాలువను కూడా కబ్జా చేయడంపై ఆర్డీవో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇన్నేళ్లుగా అక్రమ సాగు చేస్తున్నా రెవెన్యూ, మత్స్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని వారిని నిలదీశారు. ట్యాంక్ గట్లపై ఇష్టారాజ్యంగా విద్యుత్ వైర్లు పడేసారని ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. అనంతరం బీడు బారిన పొలాలను పరిశీలించి రైతుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు.



అక్రమంగా సాగు చేస్తున్న రొయ్యల చెరువులను పరిశీలిస్తున్న టెక్కలి ఆర్డీవో సుదర్శన్‌దొర

ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని అధి కారులకు ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ, మత్స్య శాఖ అధికారులు ఉన్నారు.

# విపత్తుల సమయంలో సీదిరి విమర్శలు తగవు

మందస, సెప్టెంబరు 2(వార్త): విపత్తుల సమయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందుకు విరుద్ధంగా వైకాపా నేతలు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు ధ్వజమెత్తారు. హరిపురంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం వారు విలేఖరులతో మాట్లాడారు. మాజీమంత్రి సీదిరి అప్పలరాజు సీఎం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయన్నారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విపత్తుల పరిస్థితుల్లో అధికార,ప్రతిపక్షాలు సమన్వయంతో పనిచేయాల్సిందిపోయి చంద్రబాబును దూషించడం హేయమన్నారు. మాట తీరు మార్చుకోకపోతే రాజకీయంగా అధోగతి పాలవ్వక తప్పదని హెచ్చరించారు.



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తమిరి భాస్కరరావు, లబ్బ రుద్రయ్య, ముడిముంచి నవీన్‌కుమార్, సిర్ల కృష్ణారావు, కొనారి తులసీరావు, ముంజేటి చంద్రశేఖర్, గార కృష్ణారావు, సాలిన జానకిరావు, అడ్డి ఈశ్వరరావు, రాపాక నారాయణ, అందాల గిరి, సార పురుషోత్తం, గున్న విక్రం, బర్ల హరికృష్ణ, కొర్నాన మురళి, మామిడి చిరంజీవి, రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రైవేట్ భూమిపై రాజకీయం తగదు'

పాతపట్నం, సెప్టెంబరు 2 (వార్త): తన స్థలంపై మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాజకీయాలు చేయడం తగదని పాతపట్నంకు చెందిన నారంశెట్టి మహేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రహరాజుపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు ఆరులో ఒకటి తనకు ఎకరా 51 సెంట్లు స్థలం ఉన్నట్లు తెలిపారు. వంశపారంపర్యంగా తనకు ఈ స్థలం వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్యే తెలిపినవిధంగా సర్వేనెంబర్ 7కు, తన భూమికి సంబంధం లేదన్నారు. గతంలో అటవీ శాఖ అధికారులు హద్దులు తప్పుగా వేయగా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, రీసర్వే చేయించామన్నారు.అధికారులు ఇచ్చిన



సర్వే హద్దులు ప్రకారం తన భూమిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. తన భూమికి అన్ని దస్త్రాలు ఉన్నట్లు చెప్పారు. అనుమతులు లేకుండా గ్రావెల్ తరలించారని మాజీ ఎమ్మెల్యే ఆరోపిస్తూ రాజకీయాలు చేయడం తగదన్నారు.

## 'ఆరోగ్య సమస్య వస్తే ఆస్పత్రిలో సంప్రదించండి'

నరసన్నపేట, సెప్టెంబరు 2(వార్త): గోపాలపెంట గ్రామంలో సోమవారం మాకివలస పీహెచ్‌సీ వైద్యుడు డా. విజయకుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా దగ్గర్లో ఉన్న ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు. రోగులకు పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేసి పలు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.



రోగులను పరీక్షిస్తున్న మాకివలస పీహెచ్‌సీ వైద్యుడు జయకుమార్

# విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

పాతపట్నం, సెప్టెంబరు 2 (వార్త): విషజ్వరాలు ప్రబలుతుండడంతో కొరసవాడ గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం ఆరోగ్యసిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త టి.లక్ష్మణరావు మాట్లాడుతూ జూన్ నుంచి అక్టోబర్ వరకు ఒకరి నుంచా ఒకరికి వ్యాధి ప్రబలే కాలమన్నారు. ఈ కాలంలో దోమలు పుట్టి పెరగడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈసమయంలో దోమల ద్వారా ఫైలేరియా, చికెన్‌గున్యా, జపనీస్, కలరా, అజార్ వ్యాధులు వస్తాయని తెలిపారు. ఈ మధ్య డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయన్నారు. ఈ వ్యాధుల సంక్రమణపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేను ఆరోగ్య శాఖ, గ్రామ పంచాయతీ వారు నిర్వహిస్తున్నారని, అందులో ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం నందు ప్రతి రోజూ ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, స్థానిక ఆశ కార్యకర్తకు ఆరోగ్య సమస్యలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా ఆరోగ్యకార్యకర్త ఎం.అన్నపూర్ణ, ఆశలు బి.కామేశ్వరి, జి.రాములమ్మ పి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొరసవాడలో ఇంటింటా సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

## ప్రతి ఒక్కరూ నేత్రదానంలో పాల్గొనండి



కొత్తూరు, సెప్టెంబరు 2(వార్త): కర్లేమ్మ, గుణభద్ర గ్రామ సచివాలయాల్లో సోమవారం కంటి వైద్య నిపుణుడు ఐ.జానకిరామయ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేసి, ఇంకొకరికి కంటి చూపుని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా సచివాలయాలు, జెమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనుల నిరసన



మెళియాపుట్టి, సెప్టెంబర్ 2(వార్త): కొన్నేళ్లుగా గిరిజనులకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ హనుమంతరావుకు సోమవారం గిరిజన సంఘ నాయకుడు వాబయోగి వినతిపత్రాన్ని అందించారు. గొడ్డ నుంచి రింపి, ఆంపురం తదితర గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టు నిర్మాణం ఆగిపోవడంపై ఆయన తహసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులతో కలిసి ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

## నలంద ఉపాధ్యాయినిలకు సత్కారం



మెళియాపుట్టి, సెప్టెంబర్ 2(వార్త): తమ విద్యా సంస్థ ఆవరణలో వైద్య శిబిర నిర్వహణకు సహకరించిన మెళియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయినిలకు శంకర్ ఫౌండేషన్ వారు సోమవారం విశాఖలో సత్కరించారు. ఆ ట్రస్ట్ సభ్యులు కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ రాధాకృష్ణ.. ఉపాధ్యాయినిలు పి.శారద, ఎం.నీలిమను దుశ్సాలువాలతో సన్మానించారు. వీరిని ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్ అభినందించారు.

## సోషల్ మీడియా కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు




నరసన్నపేట, సెప్టెంబర్ 2(వార్త):కూటమి అధికారంలోకి రావడమే లక్ష్యంగా సోషల్ మీడియా వేదికగా పని చేసిన వారికి ప్రశంసాపత్రాలను సోమవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. రాష్ట్రస్థాయిలో 7వ స్థానంలో నిలిచిన కత్తిరి వెంకటరమణ, నియోజకవర్గంలో తొలి ఏడు స్థానాల్లో నిలిచిన ఇట్రాజు సంతోష్, గొల్లంగి గణేష్, బొమ్మాళి బలరాం, లంక రామారావు, గదిలి జగదీశ్, లట్టి శ్రీనివాసరావు, పాగోటి సింహాచలంకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## దోమల నివారణపై అవగాహన

నరసన్నపేట, సెప్టెంబర్ 2(వార్త): అనేక వ్యాధులకు కారణమయ్యే దోమలను నివారించాలని వైద్యాధికారి పి.శిరీష సూచించారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రైడే..ఫ్రైడే కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వివరించారు. దోమల నివారణకు ప్రజల సహకరించాలని కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## తుఫాన్‌పై అధికారులతో సమీక్ష



సారవకోట, సెప్టెంబరు 2 (వార్త):సారవకోట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్ తుఫాన్‌పై అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో వర్షాభావ పరిస్థితి, ముంపు ప్రాంతాలు ఏమైనా ఉన్నాయా తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపు

నరసన్నపేట, సెప్టెంబరు 2 (వార్త): నరసన్నపేట పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వేతనాలను పెంచామని ఈవో ద్రాక్షాయిని తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. రూ.13 వేల వేతనాన్ని, రూ.16 వేలకు పెంచామన్నారు. స్థానిక పంచాయతీలో 60 మంది కార్మికులకు ఏప్రిల్ నుండి ఈ వేతనాల పెంపు వర్తించిందని తెలిపారు.



మందస, సెప్టెంబరు 2 (వార్త): మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి మందస మండలంలో ఘనంగా జరిగింది. ఉద్దాన ప్రాంతమైన భేతాళపురం పంచాయతీ రట్టిలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ ఎంతో మేలు చేశారని కొనియాడారు. వైఎస్సార్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉమాగిరి, భేతాళపురం, బుడారి సింగి, భైరిసారంగపురం తదితర గ్రామాల్లో కూడా వైఎస్సార్ వర్ధంతి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, వైసీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యా రావు, సీనియర్ నాయకుడు గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, కంచి బెహరా, బత్తిని లక్ష్మణ్, మామిడి సింహాద్రి, సిందిరి జగన్, సవర నీల కంఠం, తలగాన హరికృష్ణ, గుంపు జగదీష్, కొండల ఢిల్లేశ్వరరావు, మద్దిల రామారావు తదితరులు పాల్గొన్నారు.



భేతాళపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ దానయ్య

పాతపట్నం, సెప్టెంబరు 2 (వార్త): అపర భగీరథుడు, రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సోమవారం వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆమె.. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి స్థానిక ఆసుపత్రి కూడలి వద్ద ఉన్న మహానేత వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రోగులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొర సావిత్రి, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, వైకాపా నాయకులు ఏనుగుతల సూర్యం, అప్పన్న, ప్రవీణ్, మోహన్, జానకమ్మ, సుధా, రాజు, సింహాద్రి, ఫల్గుణ తదితరులు పాల్గొన్నారు.



పాతపట్నం ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేస్తున్న రెడ్డి శాంతి

# వైఎస్సార్ ఆదర్శప్రాయుడు

- ఆయన మార్గం అనుసరణీయం
- ఘనంగా వైఎస్ 15వ వర్ధంతి
- వాడవాడలా ఘన నివాళి



పలాస, సెప్టెంబరు 2(వార్త): మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి కాశీబుగ్గలో సోమవారం జరిగింది.

కాశీబుగ్గ వైఎస్సార్ స్క్వేర్, పలాస కిడ్నీ ఆసు పత్రి ప్రాంగణం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పలాస వైసీపీ నాయకులు, అభిమానులు నివాళులర్పించారు.

వజ్రపుకొత్తూరు, సెప్టెంబరు 2( వార్త): స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త కొనసాగించాలని ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ అన్నారు. సోమవారం అక్కుపల్లి జంక్షన్‌ల్లలో వైఎస్ 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వజ్రపుకొత్తూరు వైయస్సార్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు సొసైటీ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరావు, సర్పంచులు చింత హేమారావు, లక్ష్మీనారాయణ, దున్న బాలరాజు, తిర్రి లక్ష్మీనారాయణ, గోరకల రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి, సెప్టెంబరు 2(వార్త): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. జాతి గర్వించదగ్గ నేతని మాజీ ఎమ్మెల్యే రెడ్డి అన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆమె మెళియాపుట్టిలోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో పలువురు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**నరసన్నపేట:** ప్రజల హృదయాలలో చెరగని ముద్రను వేసుకున్న మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం వైఎస్ 15వ వర్ధంతి సందర్భంగా నరసన్నపేటలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




**పోలాకి:** వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఈదులవలస, సుసరం గ్రామాల్లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను వైఎస్సార్ ప్రజల వద్దకు తీసుకువచ్చారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.



**జలుమూరు:** జలుమూరు మండలంలో సోమవారం వైఎస్సార్ వర్ధంతి ఎంపీపీ వాన గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. గంగాధరపేట, కొమనాపల్లి జంక్షన్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర ˇమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



సంతబొమ్మాళి, సెప్టెంబరు 2 (వార్త): సంతబొమ్మాళిలో మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ శ్రేణులు వైస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదరికమే అర్హతగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైయస్ దన్నారు. రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడన్నారు. కార్యక్రమాల్లో నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమాం ˉరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నా యకులు (గోవింద్), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, సూరాడ రాజారావు, మార్పు నాగభూషణ్, చింతాడ చిన్నారావు, మోడీ భాస్కర్‌రెడ్డి, జోగి రాములమ్మ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అభిమానులులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## వర్షపు నీరు మళ్లింపు

నరసన్నపేట, సెప్టెంబరు 2 (వార్త): నరసన్నపేటలోని జోగంపేట వద్ద ఉన్న సోరపల్లి వీధిలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా నీరు చేరిపోయింది. ఇళ్లల్లోకి కూడా నీరు రావడంతో స్థానికులు పంచాయతీ సర్పంచ్ బూరెల్లి శంకర్రావు, ఈవో ద్రాక్షాయిని దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు నీటి మళ్లింపునకు చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతం కావడంతో ఈ పరిస్థితి వస్తోందని స్థానికులు తెలిపారు.



# ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

**పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన జనసేన నేతలు, అభిమానులు**

మెలియాపుట్టి, సెప్టెంబరు 2(వార్త): కష్టాల్లో ఉండేవారికి సహకరించడం ఒక్క పవన్‌కల్యాణ్‌కే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి చైతన్య అన్నారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా చీపురుపల్లిలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో చైతన్య పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బమ్మిడి చంద్రమ్మకు రూ.20 వేల ఆర్థిక సహకారాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి గ్రామ జన సైనికులు, మండల నాయకులు దుక్క బాలరాజు, లక్ష్మీపురం కిరణ్, రామ్మూర్తి, దొర, విజయ్, అజయ్ శోభన్, యువకులు పాల్గొన్నారు.





నరసన్నపేట, సెప్టెంబరు 2 (వార్త): పవన్‌కల్యాణ్ జన్మదిన సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..మండల పరిషత్ ప్రాంగణంలో సోమవారం మొక్కలు నాటారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



పలాస, సెప్టెంబరు 2(వార్త): పవన్ కళ్యాణ్ ఆశయాలు కొనసాగిస్తామని పలాస జనసేన నాయకుడు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. పవన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం వారు సముద్రతీరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆశయాలను అమలుచేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గుంటు శంకరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందస, సెప్టెంబరు 2(వార్త): డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం మందసలోని ప్రధాన రహదారుల్లో మొక్కలు నాటారు. జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి దిలీప్‌కుమార్ పాణిగ్రాహి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వేగులాడ దుర్గారావు, మందస మాజీ సర్పంచ్ దంకురు తిరుపతి, రాజాన మహేష్, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి, సెప్టెంబరు 2(వార్త): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పరశురాంపురం పంచాయతీ పరిధిలోని నందవ గ్రామంలోని చిన్నారులకు పెన్నులు, పుస్తకాలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ సాయి గణేష్ సోమవారం పంపిణీ చేశారు. తొలుత ఆయన ఆ గ్రామదేవత ఆకులనువారి తల్లిని దర్శనం చేసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. సచివాలయ సిబ్బందికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలు అందించారు. ఆయన వెంట కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




## 'మురుగు నీటి సమస్యను పరిష్కరించండి'



నరసన్నపేట, సెప్టెంబరు 2(వార్త): నరసన్నపేటలోని శివనగర్ కాలనీ గడ్డయ్య చెరువు దిగువ వీధి పక్కన మురుగు కూపంలా తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ ఖాళీస్థలం ఉండడంతో పైవీధుల నుంచి వచ్చిన మురుగునీరు, వర్షం నీరు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు బెడద, ఈగల బెడద ఎక్కువగా ఉందని, రోగాలు బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నీట మునిగిన పంటల పరిశీలన

జలుమూరు, సెప్టెంబరు 2(వార్త): జలుమూరు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉదయ్‌బాబు, భాగ్యలక్ష్మి సోమవారం పరిశీలించారు. పాగోడులో రైతులకు తగిన సూచనలు, సలహాలను అందించారు. మూడు రోజుల వరకు నీట మునిగిన వరి పంటకు నష్టం ఉండదని, వెంటనే నీటిని బయటకు మళ్లించాలని సూచించారు. ఏడీ రవీంద్రభారతి, ఏవో సురేష్‌కుమార్ పాల్గొన్నారు.






## నిత్యావసర ధరలను తగ్గించాలి

■ సీపీఐ నాయకుల డిమాండ్

నరసన్నపేట, సెప్టెంబరు 2(వార్త): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు నరసన్నపేటలో గోడ పత్రికను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు పెరిగిన నిత్యవసర ధరలతో ఆర్థిక ఇబ్బందులు తప్పట్లేదని వాపోయారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై విద్యార్థులకు అవగాహన



జలుమూరు, సెప్టెంబరు 2(వార్త) : విద్యార్థులు నేత్రదానరాపై అవగాహన కలిగి ఉండాలని మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నేత్ర సహాయ నిపుణులు బాలగంగాధర్ రాజు తెలిపారు. సోమవారం ఆయన జలుమూరులోని కేజీబీవీలో అవగాహన సదస్సు నిర్వహించారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



సారవకోట, సెప్టెంబరు 2(వార్త) : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో ఉండాలని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం ఆయన సారవకోటలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. హిందూ, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. గ్రామ పెద్దలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో బగ్గు



నరసన్నపేట, సెప్టెంబరు 2(వార్త) : నరసన్నపేటలో శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో సోమవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని పూజాది కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మికత అవసరమన్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలను వీడండి

నరసన్నపేట, సెప్టెంబరు 2(వార్త) : మూఢ నమ్మకాలను వీడాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గిరిధర్ కోరారు. నరసన్నపేటలో సోమవారం జన విజ్ఞాన వేదిక ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రజాసైన్స్ ఉద్యమాల ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి ఆర్.సురేష్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు..



# మీటర్ రీడర్లకు జీతాలు ఇవ్వాలి

**పలాస, సెప్టెంబర్ 2(వార్త):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఎప్రో ఎకౌంటు ద్వారా నే జీతాలు ఇవ్వాలని, సమస్య లను పరిష్కరించాలని పలాస డివిజన్ ఏఐటీయూసీ డివిజన్ ప్రధాన కార్యదర్శి చాపర వేణు గోపాలరావు, పలాస డివిజన్ మీటర్ రీడర్ల అధ్యక్షుడు బి.ఓంకారరావు, కార్య దర్శి డి.భాస్కరరావు డిమాండ్ చేశారు. పలాస విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ డిఇ కృష్ణమూర్తికు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీకా కుళం జిల్లా కమిటీ అధ్యక్షుడు ఆర్.కుమార్ స్వామి, పలాస డివిజన్ అధ్యక్షుడు బి. ఓంకార రావు, పలాస డివిజన్ ప్రధాన కార్యదర్శి డి భాస్కరరావు, డివిజన్ పరిధిలో నాయకులు జి.ఆనందరావు, కె.నరేష్, ఎస్.అఖిల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పండగలా.. పవర్ స్టార్ జన్మదినోత్సవం

*** పెద్ద ఎత్తున మెగా రక్తదాన శిబిరం * పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పంపిణీ * ఆకట్టుకున్న మెగా డాన్స్ పోటీలు * రక్తదాతలకు ప్రశంసా పత్రాలు * సామాజిక సేవలో మెగా అభిమానులు ముందుంటారు * ప్రముఖ డాక్టర్ దానేటి శ్రీధర్, అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను**

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు2 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాం డో శ్రీను ఆధ్వర్యంలో జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షుడు గొర్లె కిరణ్ అండ్ టీం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాపూజీ కళా మందిర్ వద్ద ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరం, మొక్కల పంపిణీ, మెగా డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డా.దానేటి శ్రీధర్, వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్, బలభద్రుని రాజా, బహుజన నేత డా.కంఠ వేణు,వైశ్యరాజు మోహన్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ, సామాజిక వేత్త గిడుతూరి వెంకటేశ్వరరావు తదితరులతో కలసి ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం జిల్లా నేతలు గొర్లె కిరణ్, పి.కిరణ్ రెడ్డి, బడే మోహన్, భవానీ, పెయ్యల చంటిల సారథ్యంలో మెగా ఫ్యామిలీ అభిమానులు రక్తదానం చేసారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆధ్వర్యంలో సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు డా.దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సినిమా రంగంలో పవర్ స్టార్‌గా స్టార్ డమ్ దక్కించుకున్న పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో అనతికాలంలోనే తనదైన స్థానాన్ని ప్రజల హృదయాలలో సంపాదించుకున్నారన్నారు. వరం తనయులు వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్ మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ అభిమానులను ఏకతాటిపై జిల్లాలో నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలను తైక్వాండో శ్రీను సారధ్యంలో నిర్వహించడం అభినందనయమన్నారు. అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏడాది లాగనే ఈ సంవత్సరం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసామన్నారు. డాన్స్ పోటీలలో ప్రతిభ చూపించిన దివ్యాంగుడు చందుకి రూ 5వేల నగదు పురస్కారాన్ని జనసేన నాయకుడు డా.దానేటి శ్రీధర్ అందజేసారు. డాన్స్ పోటీలకి న్యాయ నిర్ణేతగా జోష్ శివ,అరసవల్లి మోహన్ ,సాయిబాబాలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ నాగభూషణరావు,ఈవెంట్ ఆర్గనైజర్ సాయిబాబా,నెక్స్ జెన్ కంప్యూటర్ సంస్థ అధినేత సిహెచ్ రఘునాధరావు, వ్యాపారవేత్తలు వైశ్యరాజు శ్రీవర్ధన్, సింహాద్రి కిరణ్ కుమార్ ,తంగుడు శ్యామ్,బరాటం సాగర్ ,ఎస్.వి.సి థియేటర్ మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పవన్ కళ్యాణ్ అభియాన సంఘం ప్రతినిధులు గొర్లె చంటి, విజయ్, అంబేద్కర్, అబ్బాస్, దుండు అప్పన్న, చిన్నా, రమేష్, మణితో పాటు రామ్ చరణ్ యువత ప్రతినిధులు గోవింద్, పంకు మురళీ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు తైక్వాండో నవీన్, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, కిరణ్, వరుణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు శీర రాజు పాల్గొన్నారు. అలాగే సూర్యమహల్ జంక్షన్ వద్ద పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం సూర్య మహల్ థియేటర్ వద్ద ఘనంగా నిర్వహించారు.






# జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

**శ్రీకాకుళం, సెప్టెంబర్2(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ, విభిన్న ప్రతిభావంతులు శాఖ, జిల్లా ఉపాధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న జాబ్ మేళా ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విష్క రించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో సుమారు 9 స్థానిక, బహుళజాతి ప్రైవేట్ సంస్థలు ఇంటర్వ్యూ లు నిర్వహిస్తారన్నారు. ఈ సదవకాశాన్ని పదవ తగతి నుంచి పి.జీ వరకు ఏదయినా విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వి నియోగ పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధి కారి అప్పారావు, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటేశ్వర రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ రామ్మోహనరావు, ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి. సాయి శ్రీనివాస్, విభిన్న ప్రతిభావంతులు శాఖ ఏడీ కవిత, జిల్లా ఉపాధి శాఖ అధికారి సుధ పాల్గొన్నారు.

## జలకలింపురంలో
# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**మెళియాపుట్టి, సెప్టెంబరు2 (వార్త):** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జలకలింగపురంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ మండల నాయకుడు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గ్రామంలోని చెరువు వద్ద మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గత పదేళ్లుగా ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకొని వారి సమస్యలను తీర్చుటకు తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అండగా ఉన్నారన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని తలిపారు. కార్యక్రమంలో బీజేపీ పాతపట్నం నియోజవర్గ ఇంచార్జ్ సాలమ్మ శరత్ కుమార్, జనసేన పార్టీ నాయకులు రాణ జనార్దన్ రావు, చింతల ప్రశాంత్, బుడ్డ మాధవరావు, టిడిపి ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి రవ్వల గణపతిరావు, గొల్ల సింహాచలం, తలగన శేషగిరిరావు, పత్రి మణికంఠ, నక్క వెంకట్రావు, పోలాకి మురళీకృష్ణ, మజ్జి డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు చర్యలు చేపట్టాలి

*** అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి**
*** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, సెప్టెంబర్2(వార్త):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం)లో అందిన అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాలపై ముందస్తు చర్యలు చేపట్టాలి సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటేశ్వర రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ రామ్మోహనరావు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులు ఆదేశించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఎ, రీ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కర తీరు ఉండాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో తుఫాను తీరం దాటుతుందనే సమాచారం తప్ప, ఇక్కడ ఆ స్థాయిలో తుఫాను గానీ, వర్ష ప్రభావం కానీ లేదని, సరైన సమాచారం అందజేయక పోవడంతో చిన్నపాటి సమస్యలు ఉత్పన్నం ఆయ్యాయన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రతీ ఒక్కరు చేపట్టవలసిన విధులు ముందుగా దిశా నిర్దేశం చేసుకునేందుకు తరచూ శిక్షణలు నిర్వహించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నుండి వెంట వెంటనే నివేదికలు సిద్ధం చేసేలా పూర్తిస్థాయి వ్యవస్థను సిద్ధం చేసుకోవాల్సి ఉందన్నారు. వరదలు, గాలులు సంభవించినప్పుడు రానున్న సమస్యలను ముందగా గుర్తించి ముందస్తు చర్యలలో భాగంగా చేపట్టవలసిన సహాయక చర్యలుపై ముందుగా నివేదికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో 132 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, జెడ్పి డిప్యూటీ సిఇఓ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా.రాజ్యలక్ష్మి, ఇరిగేషన్ ఎస్.ఇ రాంబాబు, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తా: ఎస్పీ

**శ్రీకాకుళం క్రైం:** ప్రజా ఫిర్యాదు నమోదు, పరిష్కార వేదికలో ప్రజలు వినతుల ద్వారా తెలిపే ప్రజా సమస్యలను పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో భాగంగా 41 ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ముఖా ముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితులు విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. జిల్లా ఎస్పీతోపాటు శ్రీకాకుళం పట్టణ డీఎస్పీ వివేకానంద ప్రజలు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వినాయక ఉత్సవాలపై మండల స్థాయి సమీక్ష

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 2 (వార్త):** తహశీల్దార్ వెంకటరావు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో వినాయక చవితి ఉత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆధార్‌నంబర్లు, అడ్రస్‌లు, ఫోన్ నంబర్లు తీసుకోవాలన్నారు. విగ్రహం పెట్టె ప్రదేశం వివరాలు, విగ్రహం ఎత్తు, విగ్రహం తయారీకి వాడే పదార్థాలు, నిమజ్జన ప్రదేశం, వెళ్ళే మార్గం, మార్గ మధ్యలో కరెంట్ వైర్‌లు, చెట్లు అడ్డం లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో టౌన్ ఎస్ఐ చిన్నం నాయుడు, రూరల్ ఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా.. పవన్ కళ్యాణ్ జన్మదినం

**భామిని, సెప్టెంబరు 2 (వార్త):** బిల్లుమడ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షుడు రుంకు కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మడపాన అనీల్ కుమార్, దాసరి మహేష్ మొక్కలు నాటారు. అంతకుముందు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాకేటి రామారావు, మేడిబోయిన సురేష్ , జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పవన్ పేరిట పూజలు

**జలుమూరు, సెప్టెంబరు 2 (వార్త):** ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేరిట శ్రీముఖలింగేశ్వరస్వామికి నరసన్నపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బలగ ప్రవీణ్ కుమార్ పూజలు చేశారు. పూజల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి, శ్రీనాథ్, కరణం వీరుడు, పవన్, శ్రీను, రాంబాబు, జనసైనికులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 (వార్త):** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు టెక్కలి జనసేన పార్టీ ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో సోమవారం సీతానగరం, నౌపడ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నౌపడలో జన్మదిన వేడుకలలో భాగంగా యువకులు ఫ్లెక్సీలు కట్టి డీజేలతో సందడి చేశారు. కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పవన్ కళ్యాణ్ అభిమానులు నౌపడ పంచాయతీ సీతానగరం లో ఉన్న బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన జనసైనికులు

**నరసన్నపేట, సెప్టెంబరు 2 (వార్త):** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం నరసన్నపేట మండలం యారబాడు, తత్రవానిపేట గ్రామాల్లో నరసన్నపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి బలగ ప్రవీణ్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి, లింగాలపాడు జనసేన నాయకులు తడేల సత్య, యబాజి కూర్మారావు, మాజీ ఎంపీటీసీ పుతి రమణ, కోదండరామ్, జనసేన నాయకులు సింహాచలం, టిడిపి సర్పంచ్ అభ్యర్థి దుంగ ప్రసాద్, నీలకంఠం, తిరుపతి, అప్పారావు, తేజ, లింగాలపాడు, యరబాడు, కోటారుపల్లి, తత్రవాని పేట గ్రామ ప్రజలు, జనసైనికులు పాల్గొన్నారు.



## ఆమదాలవలసలో.. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 2(వార్త):** జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జన సైనికులు ఆమదాలవలస పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు హాజరయ్యారు.



జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. నియోజక వర్గంలో 70మంది రక్తదానం చేశారని, 500 మందికి డొక్కా సీతమ్మ అన్న దానం కార్యక్రమం నిర్వహించినట్టు రామ్మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాత్రుని పాపారావు ఎలకల రమణ పైడి మురళీమోహన్, గణేష్ ప్రసాద్ సతీష్ కోటేశ్వరరావు రాంబాబు పి.ప్రసాదరావు అశోక్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా డిప్యూటీ సీఎం జన్మదినోత్సవం

**బూర్జ, సెప్టెంబరు2(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గత వారం రోజులుగా బూర్జ మండల అధ్యక్షుడు కొత్తకోట నాగేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్ల జయరాం, జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఒక్కోరోజు ఒక్కో సేవా కార్యక్రమం చేపట్టారు. వృద్ధాశ్రమాలకు బట్టలు, పండ్లు, ఆహార పదార్థాలు అందించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడంత పాటు సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డెబ్బై రెండు మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ పేరున ఎనిమిది వందల మందికి అన్న సంతర్పణ చేశారు. కూటమి ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొని పవన్ చేసిన మేలును గుర్తుచేసుకున్నారు. అనంతరం జనసైనికులతో కలిసి కేక్ కట్ చేశారు. నేతలు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, కొల్ల జయరాంలు మాట్లాడుతూ ప్రతి ఏటా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పుడు నిర్వహించిన వారోత్సవాలు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పవన్ కళ్యాణ్ ఎన్నో ఒడిదుడుకులు చూశారని, ఎన్నో అవమానాలు తట్టుకుని నేడు తనేంటో నిరూపించుకుకుని ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణనాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, జనసేన పార్టీ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహనరావు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






### గ్రామ స్వరాజ్యం..
## పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం

**హిరమండలం, సెప్టెంబరు2 (వార్త):** గ్రామ స్వరాజ్యం ఉప ముఖ్యమంత్రి కొణిదెల వపన్ కళ్యాణ్‌తోనే సాధ్యమని పాతపట్నం నియోజకవర్గ ఎంఎల్‌ఏ మామిడి గోవిందరావు తనయుడు,వైద్యాధికారి మామిడి సాయిగణేష్ సూచించారు. సోమవారం మండలంలో పలు చోట్ల తెదేపా,జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొరికాన భవాని ఆధ్వర్యంలో మండల కేంద్రం గాంధీనగర్ సమీపంలో మండలఅధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మామిడి రామకృష్ణ, బూర్లె సాయివికాస్‌లు కేక్‌ను కట్ చేసి అభిమానులకు అందజేసారు. అలాగే 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎంజిఆర్ యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో వైద్యాధికారి సాయిగణేష్ పాల్గొని కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే రోజులో 16 వేల గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యాళ్ల నాగేశ్వరరావు, ఎంజిఆర్ యువసేన అధ్యక్షుడు పోతురాజు శ్రీధర్, తెదేపా నాయకులు నందిగాం సాయికృష్ణ పట్నాయిక్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తత వ్యవహరించాలి



**హిరమండలం, సెప్టెంబరు 2 (వార్త):** వ్యాధుల పట్ల అప్రమత్తత వ్యవహరించాలని ఎంపీడీఒ బడ్డేపల్లి శైలజ సూచించారు. సోమవారం హిరమండలం మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి వి.శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఎఎన్‌ఎం, ఆశ కార్య కర్తలతో ఆరోగ్య సమావేశం నిర్వహించారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో పాటు రక్షిత మంచినీటి పథకాల ట్యాంక్‌లతో పాటు మంచినీటి బావుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. అనంతరం హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలో బావుల్లో పంచాయతీ అధికారి శ్రీరామచంద్రమూర్తి, జూనియర్ సహాయకులు నర్సింగరావులు, పంచాయతీ సిబ్బందితో బావుల్లో క్లోరినేషన్ చేపట్టారు.

## గుంతలు పూడ్చివేత



**హిరమండలం, సెప్టెంబరు 2 (వార్త):** మండలంలో అలికాం-బత్తిలి ప్రధాన రహదారిలో ఆర్టీసి బస్‌స్టేషన్‌కు సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఎమ్మెల్యే మామిడి గోవింద రావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే తనయుడు మామిడి సాయిగణేష్ స్పందించి దగ్గరుండి ఈ గుంతలను పూడ్చేలా చర్యలు చేపట్టారు. ఆయన వెంట టీడీపీ నాయకులు శ్రీధర్, సాయికృష్ణ పట్నాయిక్, యందవ తవిటయ్య ఉన్నారు.

## బిడిమి తీరానికి మృతదేహం

**మందస, సెప్టెంబరు 2 (వార్త):** మందస మండలంలోని రాంపురం పంచాయతీ బిడిమి సముద్ర తీరానికి గుర్తు తెలియని మృతదేహం వచ్చింది. సమాచారం అందుకున్న మందస ఎస్ఐ ఎస్.కె. ఖాదర్ బాషా అక్కడి వెళ్లి ఆరా తీశారు. మృతుడు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని, డ్రాయర్, బనియన్ ధరించి ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టమార్టానికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఇసుక రవాణాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**బూర్జ, సెప్టెంబరు2(వార్త):** మండలంలోని కాకండ్యాం స్టాక్ పాయింట్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని సనపల సురేష్ కుమార్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు, పోలీసుల అండదండలతో యదేచ్ఛగా ఇసుక తరలిస్తున్నారని తెలిపారు. ఇసుకను పెద్ద ఎత్తున వాహనాల్లో రవాణా చేయడం వల్ల కొల్లివలస నుంచి ఇసుక రీచ్‌కు వెళ్ళే రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసమైందన్నారు.



## వారణాసిలో టెక్కలి కళాకారుల నృత్యం

**టెక్కలి/సంతబొమ్మాళి, సెప్టెంబర్ 2 (వార్త):** వారణాసిలో ఐసిడిఎంఏ ( ఇంటర్నేషనల్ క్యారెంటిక్ మ్యూజిషియన్స్ అండ్ డాన్సర్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన పోటీల్లో టెక్కలికి చెందిన శ్రీ లలిత నాట్యాలయం నుంచి 11 మంది కళాకారులు పాల్గొన్నారు. నృత్య శిక్షకుడు శ్రీరాములు ప్రోత్సాహంతో అష్టలక్ష్మి నాట్య ప్రదర్శన, శివ తాండవం నృత్య ప్రదర్శన ఇచ్చారు. బెనారస్ విశ్వవిద్యాలయంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ నృత్య ప్రదర్శనలో టెక్కలి కళాకారులు పాల్గొనడంపై పలువురు అభినందించారు. టెక్కలి కళాకారులకు నృత్య శిక్షకుడు బగ్గ శ్రీరాములు ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నారు. వారణాసిలో అనేక శతాబ్దాలుగా సంగీతం లలిత కళలు నృత్యాలకు ప్రధాన కేంద్రంగా ఉంది. వారణాసి అనేకమంది ప్రముఖ కళాకారులను తయారు చేసిన విషయం తెలిసిందే. పురాణ గురువుల వద్ద శాస్త్రీయ గాత్ర, వాయిద్య సంగీతంతో పాటు కథక్, భరతనాట్యం వంటి భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలను నేర్చుకోవడానికి విద్యార్థులు వారణాసికి వస్తుంటారు. అటువంటి వారణాసిలో జరిగే ఈ కార్యక్రమానికి నృత్య శిక్షకుడు శ్రీరాములు అతని సొంత ఖర్చులతో కళాకారులను తీసుకెళ్లడం, తమ నృత్యాలు ప్రదర్శించి అందరి మన్నలను పొందడం అభినందనీయం.

## వసతి గృహంలో అవగాహన



**జలుమూరు, సెప్టెంబరు 2 (వార్త):** సమాజంలో ఆడపిల్లలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వన్ స్టాప్ సెంటర్ వర్కర్ బి.కవిత సూచించారు. జలుమూరు మండల కేంద్రంలోని స్థానిక బాలికల వసతి గృహంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## బైదిలాపురం వంతెన.. శంకుస్థాపనకే పరిమితం

**జలుమూరు, సెప్టెంబరు 2 (వార్త):** వంశధార ప్రధాన ఎడమ కాలువపై కరకవలస బైథిలాపురం ప్రాంతాల వద్ద గతంలో ఉన్న వంతెన కూలి పోవడంతో దాని స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి అప్పటి శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ 2023 ఏప్రిల్ 12న శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జల వనరుల శాఖ ఆధ్వర్యంలో 1.33 కోట్లు డిఎంఎఫ్ నిధులు మంజూరు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పనులు అడుగు ముందుకు కదల్లేదు. జలుమూరు, సారవకోట మండలాలకు ఎంతగానో ఉపయోగపడే ఈ వంతెన నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని ఈ రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్టి మాకివలసలో పాఠశాలను పునః ప్రారంభించండి

**జలుమూరు, సెప్టెంబరు 2 (వార్త):** అడవి ప్రాంతాల్లో ఆదివాసి గిరిజనుల కోసం దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత ప్రభుత్వం ఎత్తివేసిందని నేడు ఇక్కడ ఉన్న పిల్లలు కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లలేక విద్యకు దూరమవుతున్నారని కనుక పాలకులు పరిశీలించి మర్రివలస పంచాయతీ ఎస్టీ మాకివలస గ్రామంలో ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని ఆ గ్రామ ఆదివాసీలుకోరుతున్నారు. గతంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు ఇక్కడ చదివేవారన్నారు. ప్రస్తుతం ఇక్కడ పాఠశాలను ఎత్తివేయడంతో విద్యార్థులు డ్రాపౌట్‌గా మారుతున్నారు.



# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**హిరమండలం,సెప్టెంబరు2(వార్త):** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. సోమవారం వైఎస్సాఆర్ 15 వర్దంతి పురస్కరించుకుని వైఎస్సాఆర్ జంక్షన్‌లో వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలుగా ముఖ్యమంత్రిగా పరిపాలన చేపట్టి రాష్ట్రాన్ని మంచి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. రాష్ట్రంలో 108,104 అత్యవసర వాహానాలతో పాటు ఆరోగ్యశ్రీ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో నిలిచిన నేతయని ఆమె అన్నారు.అలాగే జలయజ్ఞం పేరిట వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని జలాశయాలు నిర్మాణాలు చేపట్టి రైతులకు సాగునీటిని అందజేసిన ఘనత వైఎస్‌కే దక్కుతుందన్నారు.ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె అన్నారు.ఈమెతో పాటు మండల వైసీపి కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, మాజి జెడ్పీటీసి లోలుగు లక్ష్మణరావు, సర్పంచ్ దేవుదల సుందరమ్మ, గొట్ట సర్పంచ్ ప్రతినిధి వంజరాపు జ్యోతి, వైసీపి నాయకులు వంగపల్లి లక్ష్మీనారాయణ, వెలమల బాలరాజు, నక్క ఆనందరావు, మీసాల శంకరరావు, ఉంకుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ వర్దంతి

**ఎల్ఎన్‌పేట,సెప్టెంబరు 2 (వార్త):** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఎల్ఎన్‌పేట మండలంలో నిర్వహించారు. ఎల్ఎన్‌పేట జంక్షన్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కొత్తూరులో మహానేతకు ఘన నివాళి

**కొత్తూరు,సెప్టెంబర్ 2 (వార్త):** మహానేత వైయస్ యస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా కొత్తూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. పాతపట్నం మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో కొత్తూరు జంక్షన్ వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి కొత్తూరు మండల వైస్ యస్ ఆర్ సీ పీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఆరోగ్యశ్రీ , 104, 108, ఫీజ్ రీ ఎంబర్స్మెంట్, జల యజ్ఞం, రైతులకు ఉచిత విద్యుత్ ఇలా పలు సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికి ఎప్పటికి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తన పాదయాత్ర ద్వారా ప్రజల బాధలను, కష్టాలను తెలుసుకొని వాటిని పరిష్కరించి ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు, చింతాడ సూర్యనారాయణ, బుర్లి శ్రీనివాసరావు, కుంచాల నూకరాజు, కలమట రమేష్ బాబు, తోట నందకుమార్, గండివలస ఆనంద్, వనుము లక్ష్మి నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కర్రసాముకు పూర్వవైభవం తేవాలి

*** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు * ముగిసిన రాష్ట్రస్థాయి సిలంబం పోటీలు * ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన విజయవాడ**

**శ్రీకాకుళం, సెప్టెంబరు2 (వార్త):** క్రీడల్లో భాగమైన కర్రసాము కళను రేపటి తరానికి అందిం చాల్సిన అవసరాన్ని గుర్తించి పూర్వవైభవం తీసుకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు పిలుపునిచ్చారు. నగరంలోని ఆదివారంపేటలో ఉన్న ప్రవహ్లాద కళ్యాణ మండపంలో దేవ్స్ ఇండియన్ ట్రెడిషీయన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి సిలంబం పోటీలు ఆదివారం ముగిశాయి. పోటీల ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ముద్దాడ కృష్ణమూర్తినాయుడు పాల్గొని మాట్లాడారు. క్రీస్తు పూర్వమే కర్రసాము విద్య పుట్టిందని తెలిపారు. అప్పటి జీవన విధానం, అందుబాటులోని వనరుల ఆధారంగా శత్రువుల నుండి ఆత్మ రక్షణకు తమిళనాడులో కర్ర సాము పురుడు పోసుకుందని తెలిపారు. నేటికీ ఈ కళ కొన్ని గ్రామాల్లో సజీవంగా ఉన్నప్పటికీ ప్రాధాన్యత లేకుండా పోయిందని పేర్కొన్నారు. అయితే నగర యువతకు ఈ విద్య గురించి పూర్తిగా అవగాహనలేదని అన్నారు. రేయింబవళ్లు పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులు అనేక ప్రాచీన కళలను విస్మరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కర్రసాము ఔన్నత్యాన్ని పట్టణ, నగర యువతకు అవగాహన, ఆసక్తి కల్పించేందుకు కర్రసాము పేరుతో క్రీడా పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కర్ర సాము కళను పరిరక్షించేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి కర్ర సాము కళను ప్రోత్సహించాలని కోరారు. చిన్నవయసులోనే కోచ్‌గా బాధ్యతలు తీసుకొని ఎందరో చిన్నారులకు సిలంబం పోటీలకు సిద్ధం చేస్తున్న హర్ధవర్ధన్‌ను అభినందించారు. పోటీలకు టెక్నికల్ డైరక్టర్‌గా వ్యవహరించిన బలగ శివప్రసాద్ సహాయసహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు జిల్లా జట్లు పాల్గొన్నాయని తెలిపారు. విజయవాడ, నెల్లూరు, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం , శ్రీకాకుళం జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా విజయవాడ ప్రథమ, శ్రీకాకుళం ద్వితీయ, ఏలూరు తృతీయ స్థానాలు నిలిచి నగదు బహుమతులు పొందాయన్నారు. ఓవరాల్ చాంపియన్‌గా విజయవాడ నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిలంబం జిల్లా ప్రతినిధులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె సత్యశ్రీకాంత్, శ్యామ్‌సుందరరావు, చంద్రమౌళి, ఎల్ నాగేశ్వరరావు, రామూ యాదవ్, వివిధ జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల నిర్వహణకు ఎంతో సహకరించిన బరాటం చక్రవర్తి కుటుంబ సభ్యులకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.






Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413